




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 02 నవంబర్ 2025

## కాలుష్య రక్కసి హెటిరో...

# మూసివేయాలంటూ గ్రామస్తుల ఆగ్రహం

నిత్యం ఘాటైన వాసనలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాం....
రాత్రింబగళ్ళు వ్యర్థాల దహనం...
నిత్యం కాలుష్యంతో సహవాసం.. చేస్తున్నాం...
కాలుష్య కసారంగ మారిన నల్లకుంట చెరువు...
ఏరులై పారుతున్న... హెటిరో వ్యర్థాలు....



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

గుమ్మడిదల మండల కేంద్రంలోని బొంతపల్లి హెట్రో డ్రగ్స్ పరిశ్రమ వ్యర్థాలు ఏరులై పారుతున్నాయి. దోమడుగు నల్లకుంట చెరువుని పూర్తిగా మింగేసిన ఎటిరో పరిశ్రమ. వ్యర్థాలతో నిత్యం ఘాటైన వాసనలు వృద్ధులు వికలాంగులు శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షాలకు కాలుష్యం పరిశ్రమ

మిగతా 2 లో..

# నష్ట పోయిన రైతులను ఆదుకుంటాం



## రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి.....పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎవరు అధైర్య పడరాదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29 న ఇంతకుముందున్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన వర్షానికి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అమ్మడం కోసం తీసుకువచ్చిన వరిధాన్యంలో 90 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పూర్తిగా కొట్టుకపోవడం బాధాకరం అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు తక్షణమే

## రాష్ట్రానికి తలమానికంగా...

# నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్

## టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు
## దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



ప్రారంభించారు. తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు. పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీతెలిపారు . కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ రావు

మిగతా 7 లో..

# 15న ప్రత్యేక లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర.




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

ఈ నెల 15-11-2025న ప్రత్యేక లోక్ అదాలత్రా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర శనివారం నాడు జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ నెల 15-11-2025న జరగబోయే ప్రత్యేక లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు మరియు కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి-కమ్-చైర్పర్సన్, జిల్లా న్యాయ సేవా

మిగతా 2 లో..

# రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి .. పి ప్రావీణ్య , జిల్లా కలెక్టర్




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర




మిగతా 7 లో..

# కాలుష్య రక్కసి హెటిరో... మూసివేయాలంటూ గ్రామస్తుల ఆగ్రహం






(మొదటి పేజీ తరువాయి..)

నుండి ఎర్రటి రంగు మాదిరిగా వదలడంతో నల్లకుంట కాస్త ఎర్రకుంటగా మారిపోయింది..బొంతపల్లి పరిశ్రమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శనివారం గ్రామస్తులంతా కలిసి రాస్తారోకో నిర్వహించారు..బొంతపల్లి రహదారిపై ధర్నా చేపట్టడం జరిగింది. దోమడుగు గ్రామస్తులు మాట్లాడుతూ... నల్లకుంట చెరువును పూర్తిగా కాలుష్యంతో నింపి ఎర్రకుంటగా మార్చిన ఎటిరో పరిశ్రమను మూసివేయాలంటూ ధర్నా చేయడం జరిగింది అని అన్నారు..గ్రామం నుండి చిన్న పెద్ద వృద్ధులు అందరం కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పట్టించుకోని ఎటిరో పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నాం..వింతైన రోగాలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది మా గ్రామం అని గుండెలు బాదుకున్న గ్రామస్తులు, పచ్చటి గ్రామం మా దోమడుగు గ్రామం పంట పొలాలతో కలకలలాడుతుంటే ఎర్రటి కాలుష్యం తో పంట పొలాలను నాశనం చేస్తున్న ఈ పరిశ్రమలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నాం అని తెలిపారు. నిత్యం రంగు మారిన నీరు దర్శనమిస్తుంది. ఎక్కడ బోర్లు వేసినా గానీ నీరు ఎరుపుగా రావడంతో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నాం, అని అధికారులను వేడుకుంటున్నాం. తక్షణమే బొంతపల్లి పారిశ్రామిక వాడలోని కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాం అని తెలిపారు.



# నష్ట పోయిన రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

చర్యలు చేపట్టడం జరిగిందని, అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వద్ద వరదలో గల్లంతయి మృత్యువాత పడ్డ ముగ్గురి కుటుంబాలను, మరియు అధిక వర్షాలతో మృత్యువాత పడ్డ ఎనిమిది పశువుల యజమానులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని అన్నారు. ఈనెల 31 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఏరియల్ సర్వే ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో పంట నష్ట తీవ్రతను, చెడిపోయిన రహదారులను, కల్వర్టులను పరిశీలించి హనుమకొండ కలెక్టరేట్ లో అధికారులతో వరద నష్టం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. పట్టణంలో మురుగునీరు, వరదనీరు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల రూపాయల తో డిపిఆర్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలతో 3491 మంది రైతులకు సంబంధించిన 4844 ఎకరాల్లో వరి, 393 రైతులకు సంబంధించిన 588 ఎకరాల్లో పత్తి, 32 రైతులకు సంబంధించి 51 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం కలిగిందని, వాటిలో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో 2565 మంది రైతులకు సంబంధించిన 3454 ఎకరాలలో వరి, 24 మంది రైతులకు సంబంధించిన 37 ఎకరాల మొక్కజొన్న, 290 మంది రైతులకు సంబంధించిన 454 ఎకరాల పత్తి పంట నష్టంను ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అన్నారు. వాటితోపాటు అధిక వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లను, కల్వర్టను గుర్తించి వాటి పునరుద్ధరణ పనులతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అధిక వర్షాలతో తడిసిన 100 మంది పైగా రైతులకు చెందిన 230 మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం తడువగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో తడిచిన ఆ వరి ధాన్యాన్ని మద్దతు ధరతో సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు.

# 15న ప్రత్యేక లోక్ అదాలత్



(మొదటి పేజీ తరువాయి..)

అధికారం జి. భవాని చంద్ర అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి బి. సౌజన్య కూడా పాల్గొన్నారు.సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు లైజన్ అధికారులు మరియు జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. చైర్పర్సన్ మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో మరియు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. గౌరవనీయ చైర్పర్సన్ గారు పోలీసు అధికారులకు సూచిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సయోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ సంబంధిత మరియు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. మహిళా, కుటుంబ, పొరుగు లేదా సామాజిక వివాదాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ, లైజన్ అధికారి సమన్వయ బిందువుగా వ్యవహరించి కేసుల వివరాలు, పక్షాల సమాచారం మరియు కేసు స్థితి గురించి కోర్టు మరియు న్యాయ సేవా అధికారికి తక్షణం తెలియజేయాలని సూచించారు. ప్రజలకు లోకఅదాలత్ సౌకర్యాలు, ప్రయోజనాలు మరియు సయోధ్య ద్వారా లభించే న్యాయం గురించి అవగాహన కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను లోకఅదాలత్లో తమ కేసులు పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు.చైర్పర్సన్ పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ మరియు ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆమె ప్రత్యేక లోకఅదాలత్లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, బ్యాంకు రికవరీ మరియు ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు.

చైర్పర్సన్ పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకూ లాభదాయకం అవుతుందని, ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతియుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం మరియు నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోకఅదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు గరిష్టంగా సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించి లోకఅదాలత్కు పంపించేందుకు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా చైర్పర్సన్ పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా న్యాయ సేవా అధికారం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ప్రజలు తమ కేసులు లోకఅదాలత్లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

సూర్య www.suryaa.com

ఆదివారం 02 నవంబర్ 2025

# శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి కరకమలములచే ప్రతిష్ఠ గావింపబడిన శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి అందరూ ప్రతిరోజూ పూజలు చేసుకుంటూ విశేషంగా ఆశ్లేష నక్షత్రం రోజు విశిష్ట పూజలు నిర్వహించాలని 27 సార్లు శ్రీ సప్తసంతాన నాగేశ్వర స్వామియైనమః జపము ఇంటివద్ద చేసుకొని ఈ స్వామికి 9 సార్లు ప్రదక్షిణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా శ్రీ తోపాజి అనంత కిషన్ దంపతులు ప్రతిరోజూ పూజలు చేస్తూ.. శ్రీ మడేల్ మహరాజ్ పూజలు కూడా చేస్తూ.. విద్యాపీఠం ప్రతినిధిగా ఇక్కడ పూజ గావించడానికి శ్రీ మాధవానంద స్వామి గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ జగ్గారెడ్డి గారు, %TGIIC% చైర్మన్ శ్రీమతి నిర్మలా జయప్రకాష్ రెడ్డి గారు, మడేల్ మహరాజ్ స్వామి సేవకులు అంజయ్య, కిషన్ గార్లతో పాటు మ్యాడమ్ రాధాకృష్ణ, జూలకంటి బుచ్చిలింగం, కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, జూలకంటి మల్లేశం, ఆమెటి మహేంద్ర, కృష్ణ, కన్నయ్యగారి మనోహర్, కటకం విజయ్ , రవీందర్, గంగేరి శ్రీహరి, సుధాకర్ మొదలగువారు పాల్గొన్నారు. వైదిక నిర్వహణ శ్రీ పవన్ పంతులు గారి ఆధ్వర్యంలో జరిగింది.

## యూత్ కాంగ్రెస్ నాయకుడు చరణ్ అంత్యక్రియలలో ఎంపీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కే.శే బాలకిషన్ కుమారుడు, యూత్ కాంగ్రెస్ నాయకుడు చరణ్ నిన్న బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతి చెందారు శనివారం జరిగిన అంత్యక్రియలలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘ సభ్యులు నగేష్ శెట్కార్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి యువనేత సాగర్ శెట్కార్ తదితరులు పాల్గొన్నారు.వారు చరణ్ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా రసీద్ సబ్, తయార్ సబ్, జింకల వెంకటేశం మన్నె కృష్ణ మాణిక్ రావు పటేల్, రఘుపతి రెడ్డి, కొండల్ రెడ్డి, ఖాన్ సబ్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు



## శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఆ క్షణం రానే వచ్చింది అద్వితీయ పాదయాత్రకు సాగర్ మరియు లక్ష్మణ్ గురు స్వాముల నేతృత్వంలో అడుగులు పడ్డాయి శనివారం సంగారెడ్డి బైపాస్ లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ నిర్వహించి తమతో పాటు వచ్చే 20 మంది స్వాములతో వారి బంధుమిత్రులు స్నేహితులు వెంట వచ్చి సంగారెడ్డి చౌరస్తా వరకు వచ్చి వీడ్కోలు పలికారు. సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టిన స్వాములు 40 రోజుల్లో శబరిమల చేరు కోనున్నారు. సేలం మీదుగా శబరిమలై చేరుకుంటామని స్వాములు తెలిపారు.



సంగారెడ్డి గురుస్వాముల మరియు ప్రజల ఆశీస్సులు మాపై ఉండాలని ఈ పాదయాత్ర దిగ్విజయం చేసుకొని రావడానికి అందరూ సహకరించాలని ఆలయ అధ్యక్షులు కొక్కొండ శ్రీశైలం గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి గురు స్వాములు జనప్రియ రాజన్న, సత్యం, మాణిక్ రెడ్డి, సుగు ణాకర్, యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు మహి ళలు, అయ్యప్ప దీక్షాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సప్త నాగేంద్ర స్వామి ప్రతిష్టాపన

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిరులోని మహబూబ్ సాగర్ చెరువు కట్టపై ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో సప్త నాగేంద్ర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రతిష్టాపన కార్యక్రమంమాధవానంద సరస్వతి చేతుల మీదుగా ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్లేష నక్షత్రం రోజున 27 సార్లు శ్రీ సప్త నాగేశ్వర స్వామియే నమః జపం చేసి తొమ్మిది సార్లు ప్రదక్షణ చేయాలని శ్రీ మాధవానంద భక్తులకు సూచించారు.





## మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన మాజీ సిడిసి డైరెక్టర్ జైపాల్ నాయక్

**పుల్కల్ మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మృతి చెందడంతో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ శనివారం వారి స్వగృహం హైదరాబాద్ లో పరామర్శించారు అనంతరం తన్నీరు సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు హరీష్ రావు కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ నాయక్, అరుణ్ నాయక్ లు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పుల్కల్ మేజర్ న్యూస్**

చౌటకూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో డి సీ ఎం ఎస్ ద్వారా వచ్చిన వారి కొనుగోలు కేంద్రాలను చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ రైతులతో కలిసి ప్రారంభించారు గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు చౌటకూరు మండలంలోని వెండి కోల్,వెంకట కిష్టాపూర్, చౌటకూర్, పోసన్పల్లి,బొమ్మ రెడ్డి గూడెం, ఉప్పరగూడెం ,గ్రామాలలో డీసీఎంఎస్ ఐకెపి సెంటర్లను ఆత్మ కమిటీ చైర్మన్, మల్లారెడ్డి ఎంపీడీవో శంకర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను పెట్టిందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ గౌడ్ , మండల నాయకులు ఈశ్వర్ గౌడ్, గోవర్ధన్ , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా, %చీూఖ×% మండల అధ్యక్షుడు మనోజ్ ,వెండికోల్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లవి జయరాం రెడ్డి , వెండికోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గారు,. చక్రియాల గ్రామ మాజీ ఎంపీటీసీ పండరి , కొర్పోల్ సారా సంజయ్ కుమార్, శివంపేట్ గ్రామ అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, గంగోజీపేట కాంగ్రెస్ నాయకులు బాలా గౌడ్ ,శ్రావణ్ ,రాజా గౌడ,ఫెరోజ్ , మాజీ సర్పంచ్ శ్రీహరి పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే

# రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే ..ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నాయి ... తెలంగాణ లో 14 ఎంపి లను, ఆంధ్ర ప్రదేశ్ లో 20 ఎంపిలను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ అభివృద్ధి కావడం తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం ,పోలవరం పూర్తి అవుతుంది...తెలంగాణ, ఏపి ప్రజలు ఇప్పటినుండే ఆలోచన చేయాలని వినతి తెలంగాణ లో పదేళ్లు కేసీఆర్, ఏపి లో పదేళ్లు జగన్, చంద్ర బాబులు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రం లో బీజేపీ కి మద్దతు ఇచ్చినా కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం లో విఫలం అయ్యారు రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి ?భారత దేశం సాఫ్ట్ వేర్, ఐటి రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే అందుకు కారణం రాజీవ్ గాంధీ సాఫ్ట్ వేర్, ఐటీ రంగాల్లో ఈనాడు కోట్ల మంది ప్రజలు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషే కారణం ఈ విషయాన్ని కూడా ప్రజలు గమనించాలి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాం లో ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పేదలకు ఉపాధి కల్పించారు ఈ పదేళ్ల బీజేపీ ప్రభుత్వం లో మహిళల ఉపాధి, యువతకు ఉద్యోగాలు, పేదలకు న్యాయం జరిగిందని చెప్పగలరా?? విదేశాల్లోని నల్లధనం తీసుకువచ్చి ఒక్కొక్కరి బ్యాంక్ అకౌంట్ లో 15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని దేశ ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదు? కేసీఆర్, జగన్, చంద్రబాబు లు మోడీ నీడలోనే పాలన కొనసాగించారు 300 కాంగ్రెస్ ఎంపి స్థానాల ను గెలిపించి దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేసే ఆలోచన చేయాలి మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ , రాహుల్ గాంధీ కుటుంబం ?అని ఆయన అన్నారు.

# భార్యను కర్రతో కొట్టి చంపిన భర్త...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మండల పరిధిలోని వడక్పల్లి గ్రామ శివారులో గంగుల రాంరెడ్డి పౌల్ట్రీ ఫామ్ నందు ఘోర ఘటన సంభవించింది..నిజాంబాద్ జిల్లా గండి తాండకు చెందిన బానోత్ సరోజ, భర్త రాజు (46 ) ఆరు నెలల క్రితం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల పరిధిలోని వడక్పల్లి గ్రామ శివారులోని గంగుల రామ్ రెడ్డి పౌల్ట్రీ ఫామ్ ను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు..నిత్యం భార్యాభర్తల మధ్య గొడవలు సంభవించేవి, గతంలో రాజు జైలు శిక్ష కూడా అనుభవించాడు. నిన్న రాత్రి ఫుల్లుగా మద్యం సేవించిన, రాజు భార్య సరోజ ను కర్రతో కొట్టి అతి కిరాతకంగా చంపేశాడు. మృతురాలు సరోజకు 18 సంవత్సరాల కుమార్తె వినోద, 16 సంవత్సరాల విశాల్ ఉన్నాడు, అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..మృతదేహాన్ని పోస్టుమార్టం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.



# పర్యావరణ అనుమతుల జారీకి కీలక ఆధారం

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.సంగారెడ్డి జిల్లాలోని చిన్నతరహా ఖనిజాల మైనింగ్, క్వారీ లీజుల మంజూరుకు అవసరమైన పర్యావరణ అనుమతుల జారీకి కీలక పత్రంగా ఉపయోగపడే జిల్లా సర్వే నివేదికను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు గనులు %ఁ% భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో కొత్త క్వారీ లీజులు మంజూరు చేయాలన్నా, ఇప్పటికే నడుస్తున్న లీజుల పునరుద్ధరణ చేయాలన్నా పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ పరిశీలనలో, ఈ సర్వే నివేదిక కార్యదీపికగా, రిఫరెన్స్ డాక్యుమెంట్‌గాఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మరియు సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు రూపొందించిన ఈ నివేదికలో జిల్లా ఖనిజ వనరులు,ఉన్న క్వారీ లీజుల వివరాలు,భౌగోళిక స్వరూపం లివాతావరణం-వర్షపాతం,వాగులు నదులు,అటవీ ప్రాంతాలు ఇలాంటి సమగ్ర సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు.ప్రజలు ఈ నివేదికపై తమ అభిప్రాయాలు, సూచనలు 21 రోజుల్లోగా సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం అందిన సూచనలను పరిశీలించి అంతిమ జిల్లా సర్వే నివేదికను కు పంపనున్నట్లు చెప్పారు.



## హరీష్ రావు నివాసంలో నాయకులు సంతాపం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ అక్టోబర్ 28, 2025న స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా శనివారం నాడు హైదరాబాద్‌లోని కోకపేటలో ఉన్న తన్నీరు హరీష్ రావు నివాసానికి పలువురు నాయకులు వెళ్లి మాజీ మంత్రివర్యుల కలసి సంతాపం తెలిపారు. స్వర్గీయ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, డి. ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిషన్ డైరెక్టర్ బి. రామ్ రెడ్డి కార్మిక నాయకులు, పి. ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అసైన్డ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం.

**కంది మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లాలోని కంది మండలంలోని చేర్యాల గ్రామ పరిధిలో 268 సర్వే నంబర్ విస్తీర్ణంలో ఉన్న మొత్తం 6.00 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ భూమి పేదల భూమిగా ఎల్లగౌడ్ మరియు వీరగౌడ్ అనే అసైన్ద పేర్లపై ప్రభుత్వంచే కేటాయించబడింది. అయితే, సదరు అసైన్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తమకు కేటాయించిన భూమిని పెంటోజి మరియు వినోద్‌కుమార్ అనే వ్యక్తులకు విక్రయించిన విషయం తేలడంతో, ప్రభుత్వం ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది.ప్రభుత్వం కేటాయించిన పేదల భూమిని ఎవరు కొనుగోలు చేసినా, లేదా విక్రయించినా, ఆ లావాదేవీలు చట్టపరంగా చెల్లవని తెలిపారు. భూమిని విక్రయించినా, కొనుగోలు చేసినా ఇద్దరిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు.



# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## మాదకద్రవ్యాలఅక్రమ రవాణాపై కఠిన చర్యలు : అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్.




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**
మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిని మాదకద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు.నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి కె.లలితా కుమారి తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు మిషన్ పరివర్తన ” కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్నవారి వివరాలను హెల్ప్‌లైన్ : 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఖాసిం బేగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, దివ్యాంగుల శాఖ సిబ్బంది, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -డీఎంహెచ్ఓ డా. సిహెచ్. ధనరాజ్



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ డా. సిహెచ్. ధనరాజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల పనితీరును పరిశీలించిన ఆయన, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని తెలుసుకున్నారు. ఫార్మసీ గదిలో మందుల నిల్వలు, అత్యవసర మందుల లభ్యతను ఫార్మసీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలోని ఉపకేంద్రాన్ని సందర్శించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు వేస్తున్నారా అనే విషయంపై సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, వ్యాధుల తీవ్రతను బట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కుక్క కాటు, పాముకాటు వంటి అత్యవసర వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డా. వినోద్ బాబ్జి, వైద్య సిబ్బంది కవిత,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద యువతి పెళ్లికి దాతల సహాయం

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని రావురూకుల గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామా మాజీ సర్పంచ్ నీరటి కవిత రవీందర్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొడ మణెమ్మ కూతురు తేజశ్రీ వివాహం ఇటీవలే కుదరగా, ఆర్థికంగా వారు పడుతున్న ఇబ్బందులను గమనించి దాతల సహాయం ను వారికి అందించినట్లు తెలిపారు. గందె ఈశ్వర్ చరణ్ ఆధ్వర్యంలో పెళ్లి కి ఐత పురుషోత్తం జ్యోతి లు పుస్తె మట్టలు అందజేయగా, మద్ది అనిత సుధాకర్ బియ్యం ను, ఓం ప్రకాష్ శోభ తాంబాలం, చెంబు, కొండ దేవకిషన్ లక్ష్మి 2 స్టీల్ బిందెలు, జిల్లా రేణుక సిద్దయ్య ప్లేట్స్ గ్లాసులు, చీరగాజులు ఇతర సామాన్లు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం చేస్తున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**దుబ్బాక మేజర్ న్యూస్:..**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు కొనసాగుతోందని. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలనే సంకల్పంతో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. స్థానిక నాయకులతో కలిసి షేక్ పేట డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసిన వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకం గెలుచుకుందని. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ప్రజల జీవన విధానం మారిపోయిందన్నారు.ప్రతి వర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందని.తెలిపారు. ఇప్పుడు ఆ అభివృద్ధి జూబ్లీహిల్స్‌కి చేరాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని. ఆయన పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ ప్రజల్లో పెరిగిన నాయకుడు. ఆయనకు ప్రతి ఇల్లు ప్రతి వీధి తెలుసు ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్ గెలుపు. ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలన్నారు. ప్రతి ఓటు అభివృద్ధి కోసం వేయాలి. ప్రతి ఓటు భవిష్యత్తు కోసం వేయాలని వారు పేర్కొన్నారు.ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మైనారిటీ నాయకులు పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారని తెలిపారు.



# కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేయడం దుర్మార్గం..

**దుబ్బాక మేజర్ న్యూస్..**
పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను రౌడిషిటర్ దొంగ రియాజ్ హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామా బాద్ లో స్థిరపడ్డ దుబ్బాక నియోజక వర్గంలోని మిరుదొడ్డి మండల పరిధిలోని పెద్దచెప్యాల గ్రామానికి చెందిన తహసీల్దార్ స్వర్గీయ నర్సింలు కుమారుడు. దొంగ చేతిలో హత్య కు గురైన దళితుడైన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని శనివారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు.ముందుగా ప్రమోద్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రజా సేవలో వున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేయడం బాధకరమన్నారు. ప్రమోద్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. మనోధైర్యంతో వుండాలన్నారు. ఈ కార్యక్రమం లో డి బి ఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ దళిత నేత బంగారు సాయిలు పాతూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులను ఆప్యాయంగా పలకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

స్వర్గీయ అనంతుల మదన్మోహన్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహి%శీ%చారు. మదన్ మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదన్మోహన్ చేసిన సేవలను కొనియాడారు. తొలిదశ తెలంగాణ ఉద్యమానికి రథసారధిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహా నాయకుడు అని చెప్పారు .సిద్దిపేట పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి, పశువుల ఆసుపత్రి, రోడ్లు ,సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి కోసం చేసిన కృషి ఎంతో ఉందని అన్నారు. నేటికీ ఆయన చేసిన అభివృద్ధి కళ్ళకు కనబడుతుందని అన్నారు .నిరుద్యోగ యువతకు అండగా నేనున్నాను అని ఎవరు వెళ్లినా ఉమ్మడి మెదక్ లో నిరుద్యోగ యువతకు సుమారు 12000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించిన గొప్ప మహా నాయకుడు అని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవులతో పాటు ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన గొప్ప మహా నాయకుడు అని చెప్పారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సంగారెడ్డి మహాసభలో నాకు పెద్దకొడుకు అనంతుల మదన్మోహన్ అని అన్నట్లు గుర్తు చేశారు. ఆయన లేని లోటు నేటికీ కనబడుతుందని అన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వృద్ధులను ఒక్కొక్కరిని అప్యాయంగా పలకరిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్క రాహుల్,పూజల గోపి కృష్ణ, గయాసుద్దీన్ , విజయ్,డేనియల్ ,దాస అంజయ్య, మల్లేశం, అడ్వకేట్ రోహిణి రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,ముదిగొండ సురేష్,కృష్ణా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,రాజు,రజిత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా..ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.





**రామాయంపేట మేజర్ న్యూస్**

రామయంపేట పట్టణంలో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నే నేతృత్వాన అక్కన్నపేట జడ్.పి హైస్కూల్లో విద్యార్థులకు ప్లేట్లు,ప్యాడ్స్ అందజేశారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీగా కదిలారు. పిదప ఎర్రం విట్టల్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల్లో టీపీసీసీ కార్యదర్శి సుప్రభాతారావు,మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి, సేవాదళ్ జిల్లా చైర్మన్ యుగంధర్,సరాఫ్ యాదగిరి,బండారు మహేందర్ రెడ్డి, ఎనిశెట్టి సంతోష్ గుప్తా,దేమే యాదగిరి,నాగరాజు, శివ, ఎన్ని శెట్టి అశోక్ గుప్తా చింతల స్వామి అల్లాడి వెంకటేష్ ప్రకాశ్ దారం సంతోష్ కుమార్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై రోగులకు ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి ఉచిత మందులు అందించడం జరుగుతుందని వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు కొమ్మట బాబు, పంజా మహేందర్,మారుతి, మహేందర్ రెడ్డి,లింగం గౌడ్,మోహన్ రెడ్డి, మసూద్,ఆకుల బాలయ్య, నాగరాజు,రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్,గరుగుల శ్రీనివాస్,సూరా రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట సబ్ డివిజన్ అధికార పరిధిలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 3వ తేదీ సోమవారం రోజున విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం (కన్స్యూమర్స్? డే) నిర్వహిస్తున్నట్లు విద్యుత్తు శాఖ రామాయంపేట ఏ డి ఈ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట సబ్ డివిజన్ అధికార పరిధిలో రైతులకు కానీ, గృహావసర విద్యుత్తు వినియోగదారులకు ధీర్ఘకాలికంగా విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉన్నా, మీటర్లు, అధిక బిల్లులు, వచ్చినా, రైతులకు ట్రాన్స్?ఫార్మర్లకు కానీ, విద్యుత్తు వైర్లకు సంబంధించి తదితర సమస్యలను రామాయంపేట సబ్? డివిజనల్? ఆఫీసు లో సోమవారం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించే వినియోగదారుల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఏ డి ఈ ఆదయ్య తెలిపారు. రామాయంపేట సబ్ డివిజన్ పరిధిలో సంబంధించి విద్యుత్తు వినియోగదారులు, రైతులు ఈనెల 3వ తేదీ సోమవారం నిర్వహించే వినియోగదారుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదయ్య కోరారు.

## బీబీ పాటిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. నారాయణఖేడ్ ప్రాంత బిజెపి నాయకులు దశరథ్.. కాశీరాం.. తదితరులు మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

## ఉల్లాస్ పథకంపై వీఓఏలకు శిక్షణ

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మహిళలను అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని సీఆర్పీలు సలీమా, జలీమాబేగంలు తెలిపారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవన్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వీఓఎలు, గ్రామసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మహిళకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు ఉల్లాస్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని. అందరూ అక్షరాస్యులుగా మారేందుకు వీఓఏలు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జోడు మాధవి, సీసీలు అబేద్, వీరాచారి, స్వరూప, సిబ్బంది సాయిరెడ్డి, స్వరూప తదితరులున్నారు.

# రాష్ట్రానికి తలమానికంగా... నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్





(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుఫాలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయి అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆలఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్..

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**



సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం రోజున సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్ల పల్లి కి పంపించమని మిల్లర్ ట్యాగింగ్ చేసుకుని జెనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలపగా వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసే వాళ్ళు సాయంత్రం కుప్పలు చేసుకుని టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యం తడవకుండా ఉంటుందని తేమశాతం వచ్చేవరకు పోలాల వద్ద ఆరబోయడం మంచిదనీ రైతులకు సూచించారు. సెంటర్ లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## నేరస్తుణ్ణి రిమాండ్ కు తరలింపు....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

గత నెల 30 నాడు మధ్యాహ్నం 3.30 గంటలకు మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన మిరుదొడ్డి శ్రీనివాస్ అలియాస్ రమేష్ అనే వ్యక్తి తన మొబైల్ పాడైనందున బాగు చేసుకోవడానికి ధర్మారం నుండి సిద్దిపేటకు వచ్చి పాత బస్టాండ్ దగ్గర గల సునార్ గల్లీలో బాగు చేసుకొని తిరిగి వెళు తుండగా వెనకాల నుంచి ఎం డి అబ్దుల్ తండ్రి మహమ్మద్ అలీ వయస్సు 25 సంవత్సరాలు,కులం ముస్లిం, కె సి ఆర్ నగర్ బ్లాక్ నంబర్ 157 సిద్ధిపేట కు చెందిన వ్యక్తి ఫిర్యాదు దారుణి జేబు నుండి మొబైల్ ఫోన్ మరియు జేబులో గల 1500 రూపాయలను బెదిరించి కొట్టి దొంగతనంగా గుంజుకొని పారిపోయినాడని సిద్ధిపేట టూ టౌన్ లో దరఖాస్తు చేయగా కేసు రిజిస్టర్ చేసి సీసీ కెమెరాలు ద్వారా మరియు తన సిబ్బంది ద్వారా కేసులు చేదించి దొంగను పట్టుకొని శనివారం రోజున రిమాండ్ కు తరలించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

## శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ డీజీపీ

**సిద్ధిపేట ప్రతినిధి / కొమురవెల్లి , మేజర్ న్యూస్....**



జిల్లా పరిధిలోని కొమురవెల్లి మండల కేంద్రంలో గల శ్రీ మల్లికార్జున స్వామిని శనివారం రోజున ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ డిజిపి దినేష్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు స్వామివారి ప్రసాదం శేష వస్తువులు మరియు స్వామివారి చిత్రపటాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా మాజీ డిజిపి మాట్లాడుతూ దేవాలయానికి దర్శనార్థం రావడం నాలుగో సారి అని దేవాలయ దర్శనం చేసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. స్వామివారిని కోరిన కోరికలు నెరవేరుతున్నాయని చెప్పారు.స్థానిక ఎస్సై రాజు ,ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,స్థానాచారి మల్లయ్య స్వామి, అర్చకులు చిన్న మల్లికార్జున్ ,బసవేశ్వర్, మట%శీ% జగదీశ్వర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి రాజ్యం తో పాటు తదితరులు ఉన్నారు

## బీజేపీ నాయకుల నిరసన

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో దేశ సైనికులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నాడు రాత్రి మండలంలోని బుదేరా చౌరస్తాలో మండల బీజేపీ అధ్యక్షుడు నాగిశెట్టి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ సైనికులను కించపరిచే విదంగా పరుష పదజాలంతో మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఆపరేషన్ సింధూర్ చేసి దేశ గౌరవాన్ని పెంచి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించి ప్రపంచానికి మన దేశ సైనిక శక్తిని ప్రపంచానికి చెప్పిన మన దేశ సైనికులను సీఎం హోదాలో ఉండి కించపర్చడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దేశ సైనికులకు, దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వీరన్న పాటిల్, క్రిష్ణ మూర్తి ,రవి .జిల్లా యువ మోర్చ మాజీ ఉపాధ్యక్షుడు నాగేష్ యాదవ్, మండల యువ మోర్చ అధ్యక్షడు శేఖర్, ఎస్సీ మోర్చ అధ్యక్షడు నర్సింలు, మాజీ మండల అధ్యక్షుడు ఉపేందర్ ,మాజీ ప్రధాన కార్యదర్శి రఘురామ్,మాజీ మండల ఉపాధ్యక్షులు కాళిదాస్ ,ప్రవీణ్ , సంగమేశ్వర్, నగేష్ ,ప్రవీణ్ వీరేశం దీపక్ ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో రివిజన్ పురోగతిని సమీక్షించారు.సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్నికల సిబ్బందితో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం 2002 ఎలక్టోరల్ జాబితాను ఆధారంగా తీసుకుని 2025 ఓటర్ల జాబితాను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేసి, ఓటర్లను నాలుగు కేటగిరీలుగా (ఏబిసిడి) విభజించినట్లు తెలిపారు. కేటగిరీ “ఏ” లోని ఓటర్లను బిఎల్ఓ యాప్ ద్వారా ధృవీకరిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల ఓటర్ల నిర్ధారణ పూర్తయిందని, మిగిలిన 12 లక్షల ధృవీకరణను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య అధికారులతో మాట్లాడుతూ ం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ,బి ఎల్ ఓలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు సమన్వయంతో కేటగిరీ ‘ఏ’ ఓటర్లను యాప్ ద్వారా ధృవీకరణ ,కేటగిరీ ‘సి.బి’ ఓటర్లను కేటగిరీ “ఏ” కు అనుసంధానం చేసే పనిని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలోఆర్డీఓలు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మెదక్ ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు




**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పుట్టిన రోజు పురస్కరించుకొని మండల పార్టీ నాయకులు శనివారం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఏడుపాయల కు చేరుకొని వన దుర్గ భవాని మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన పాపన్న పేట కు చేరుకొని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మల్లప్ప, నరేందర్ గౌడ్, ఖాళీం, గౌస్, రాములు, కిష్టయ్య, సిద్దిరములు, వెంకటేశం, ఆకుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

## పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరం...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరమని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు.శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ మాసంలో రికవరీ ఆయన 30 ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...రికవరీ ఆయన ఫోన్లు విలువ సుమారు 5.05లక్షలు ఉంటుందన్నారు.ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 381ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు తెలిపారు.ఫోన్లు రికవరీ అవడం చాలా సంతోషకరమని చెప్పారు.ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.పోలీసు అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు.మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీసు కానిస్టేబుళ్లు నానుసింగ్, బస్వరాజు, హఫీజ్, తదితరులున్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు...



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం మెదక్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 28వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసానిచ్చే యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అష్ట ఆయురారోగ్యాలతో ఉంటూ మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలని అ రేణుక ఎల్లమ్మతల్లి అమ్మవారిని కోరుతూ రానున్న రోజుల్లో మంత్రి పదవిని పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సాయి నర్సింగ్ హోమ్ లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పంజా మహేందర్, నసీరుద్దీన్, పట్టణ అధ్యక్షులు కొమ్మటబాబు, మారుతి, కొమ్మాట సత్యనారాయణ, వై వెంకటేశం, గరుగుల శ్రీనివాస్, అజయ్, శ్రీనివాస్ నాయక్, సూర రాములు, నాగరాజు, రవి నాయక్, దేవేందర్ నాయక్, భూపతి రెడ్డి, మ్యాదరి నర్సింలు, బన్నీ గౌడ్, సామల మహేష్, రమేష్, వెంకట్, అబ్దుల్ పాషా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ అకాల మరణం బాధాకరం

**తొగుట:**



మండలంలోని రాంపూర్ కు చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు తోయేటి వెంకటేష్ (29) అకాల మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. అప్పుల బాధ తాళలేక వెంకటేష్ పురుగుల మందు సేవించగా చికిత్స పొందుతూ మరణించగా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి లో ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేష్ మరణంతో భార్య అనూష తో పాటు ఇద్దరు కుమార్తెలు అనాధలయ్యారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండలంలోని రైతులకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించబడనున్నవి. అర్హులైన రైతులు తమ దరఖాస్తులను వ్యవసాయ కార్యాలయంలో అందజేయాల్సిందిగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ తెలిపారు దీనికి చివరి తేదీ 04-11-2025 . సబ్సిడీ వివరాలు:

చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ మంజూరు చేయబడును. అందుబాటులో ఉన్న పరికరాల వివరాలు: బ్యాటరీ స్ప్రేయర్లు 98 (జనరల్-84, ఎస్సీ-9, ఎస్టీ-5) - పవర్ స్ప్రేయర్లు 20 (జనరల్-17, ఎస్సీ-2, ఎస్టీ-1) - రోటవేటర్లు 3 (జనరల్-2, ఎస్సీ-1) - కల్టివేటర్లు, డిస్క్ హారోలు 7 (జనరల్-6, ఎస్సీ-1) - సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1 (జనరల్-1) - బ్రష్ కట్టర్ % 1 (జనరల్-1) - పవర్ వీడర్ 1 (జనరల్-1) - పవర్ టిల్లర్స్ 2 (జనరల్-1, ఎస్సీ-1) - గడ్డి కట్టు యంత్రం 1 (జనరల్-1) లిదరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు:- దరఖాస్తు ఫారం - పట్టా పాస్ బుక్ జిరాక్స్ - ఆధార్ కార్డు జిరాక్స్ - బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ - పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో - ట్రాక్టర్ పరికరాలకు జిరాక్స్ రైతులు తమ దరఖాస్తులను మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించగలరని మనవి

# అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి

**ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్ II మ్యాప్‌లో నమోదు చేయాలి**

**పోలీసు అధికారులకు ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశం**



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**

కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతమైన ఈ ప్రాంతంలో అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నాడు మండల పరిధిలోని హద్నూర్ పీఎస్ ను జహీరాబాద్ డీఎస్పీ సైదాతో కలిసి ఎస్పీ తనిఖీచేశారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్ పరిశీలించి స్టేషన్ అధికారి, సిబ్బంది పని తీరు పట్ల బాగుంది అంటూ ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యల విషయమై పోలీసు స్టేషన్ కు ప్రజలు వస్తే వారితో మర్యాదగా మాట్లాడి వారికి నచ్చజెప్పి వారి సమస్యలు ఇక్కడే పరిష్కరించేలా చూడాలన్నారు. అలాగే నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్-II మ్యాప్ లో నమోదు చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలన్నారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీటర్ లను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచి, తరుచూ తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి సాగు, రవాణ, ప్రభుత్వ పంపిణీ బియ్యం (పి.డి.ఎస్ రైస్) అక్రమ రవాణా జరగకుండా ముమ్మర వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారి ఆయా గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తూ సమాచారాన్ని, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని అన్నారు. సైబర్ నేరాల అదుపునకు విద్యాసంస్థలలో, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా డైల్ 100 కాల్స్ కు బ్ల్యూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది త్వరితగతిన స్పందించి, నేరాస్థలానికి చేరుకోవాలని, త్వరగా ఘటన స్థలానికి చేరుకోవడం వలన నేరం తీవ్రతను తగ్గించడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇన్వెస్టిగేషన్ లో సందేహాలుంటే.. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్ హెచ్ ఓలకు సూచిం చారు. అంతకు ముందు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఎస్పీ వెంట జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంత్, హద్నూర్ ఎస్ఐ సుజిత్ , పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
సిద్దిపేట, అర్బన్, నారాయణరావు పేట, మర్కూక్ రాయపోల్, దౌల్తాబాద్, జగదేవ్ పూర్, ములుగు, వర్గల్, దూల్మిట్ట, అక్కెన్నపేట, కొమురవెల్లి
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెం.
8985995471/9949922815
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072